


# కరపత్రం

SINCE 2014

శనివారం జూన్ 14 2025 | సంపుటి :0 | సంచిక :239 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4

# అహ్మదాబాద్ చేరుకున్న ప్రధాని

## ప్రమాదస్థలాన్ని పరిశీలించిన మోడీ

- ప్రమాద వివరాలపై అధికారులతో ఆరా
- ప్రధాని వెంట సిఎం భూపేంద్రపటేల్, రామ్మోహన్ నాయుడు
- ఘటనపై విమానాశ్రయంలో అధికారులతో సమీక్ష
- ఆస్పత్రిలో క్షతగాత్రులకు పరామర్శ



అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయలుదేరిన ఎయిరిండియా విమానం గురువారం ఘోర ప్రమాదానికి గురైన ప్రాంతాన్ని ప్రధాని మోడీ పరిశీలించారు. ప్రమాద ఘటనలో మొత్తం 265 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ శుక్రవారం అహ్మదాబాద్ చేరుకున్నారు. ఘటనాస్థలానికి వెళ్లి అక్కడి పరిస్థితిని పరిశీలించారు. ప్రమాద వివరాలను అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. ప్రమాదస్థలిలో కేంద్రమంత్రి రామ్మోమన్ నాయుడు, గుజరాత్ సిఎం భూపేందర్ పటేల్ కూడా ఉన్నారు. అక్క వీరంతా కలియతిరిగి ప్రమాద తీరును పరిశీలించారు. విమానం కుప్పకూలిన ఆనవాళ్లను మోడీ నిశితంగా పరిశీలించారు. ఘటనాస్థలాన్ని పరిశీలించిన తర్వాత మోదీ అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టులో ప్రమాదంపై సమీక్ష నిర్వహించారు. అక్కడి నుంచి నేరుగా అహ్మదాబాద్ సివిల్ ఆసుపత్రికి చేరుకున్నారు. ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడిన ఏకైక విమాన ప్రయాణికుడు విశ్వాస్ కుమార్‌ను ప్రధాని పరామర్శించారు. గాయపడిన ఇతర మెడికోలతోనూ మోదీ మాట్లాడి ధైర్యం చెప్పారు. ఆయన వెంట గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్, కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర హోంమంత్రి హర్ష్ సంఘవి తదితరులు ఉన్నారు. అనంతరం ఈ ప్రమాదంపై మోదీ స్పందించారు. ఇది ఊహించని పెను విషాదమని, బాధిత కుటుంబాల బాధను తాను అర్థం చేసుకోగలననంటూ విచారం వ్యక్తం చేశారు. ఆప్తులను కోల్పోయిన బాధ దీర్ఘకాలం ఉంటుందని, ఆ వేదనను మాటల్లోనే చెప్పలేమని అన్నారు. ఈ విషాద సమయంలో తన ఆలోచనంతా బాధిత కుటుంబాల గురించేనని తెలిపారు. మరోవైపు ఎయిరిండియా ఎండీ, సీఈఓ క్యాంప్‌బెల్ విల్సన్ కూడా ప్రమాదం జరిగిన ప్రాంతానికి వెళ్లి ఘటన జరిగిన తీరును పరిశీలించారు. ఆసుపత్రిలో క్షతగాత్రులను పరామర్శించారు.

పేజి 2లో



- ఒక్కసారిగా వేయి డిగ్రీల ఉష్ణోగ్రత విడుదల
- సహాయక చర్యలకు తీవ్ర విఘాతం
- సహాయక చర్యలు పర్యవేక్షించిన అధికారుల వెల్లడి

## విమాన ప్రమాదంతో అంటుకున్న ఇంధనం

గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో చోటుచేసుకున్న ఎయిరిండియా విమాన ప్రమాదం వందల కుటుంబాల్లో పెను విషాదాన్ని నింపింది. టేకాఫ్ అయిన కొన్ని క్షణాలకే ఈ విమానం కుప్పకూలి మంటల్లో దగ్ధమైంది. ప్రమాదానికి కారణమేంటనే దానిపై స్పష్టత రానప్పటికీ.. ఈ ఘటనకు సంబంధించి మరిన్ని విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ విమానం కూలిన తర్వాత ఘటనా స్థలంలో 1000 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతతో మంటలు చెలరేగినట్లు అధికారులు వెల్లడించారు. దీంతో సహాయక చర్యలు అత్యంత క్లిష్టంగా మారినట్లు- పేర్కొన్నారు. ప్రమాదానికి గురైన విమానంలో 1.25 లక్షల లీటర్ల ఇంధనం ఉందని, మంటలు వ్యాపించడంతో ఎవరినీ కాపాడే పరిస్థితి లేకుండా పోయిందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా వెల్లడించిన సంగతి తెలిసిందే. దీనిపై ఎస్‌డీఆర్ఎఫ్ అధికారి ఒకరు స్పందించారు. ప్రమాదం గురించి సమాచారం రాగానే మధ్యాహ్నం 2-2.30 గంటల ప్రాంతంలో మా సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. అంతకుముందే హాస్టల్‌లో శిథిలాల కింద చిక్కుకున్న కొంతమందిని స్థానికులు కాపాడారు. మంటలు వ్యాపించడం ఎక్కువైన తర్వాత పరిస్థితి చేదాటిపోయిందని ఆ అధికారి వివరించారు.

పేజి 2లో

## మృత్యుంజయుడు రమేశ్ విశ్వాస్ వెల్లడి

- సీటు విరిగి ఎగిరిపడడంతో బతికిపోయా
- అంతా క్షణాల్లో జరిగిపోయింది
- ఎలా బతికానో ఆశ్చర్యంగా ఉంది
- మృత్యుంజయుడు రమేశ్ విశ్వాస్ వెల్లడి
- ఆస్పత్రిలో రమేశ్‌ను పరమార్శించిన ప్రధాని మోడీ



2లో

## శ్రీవారి లడ్డూ ప్రసాదంపై అసత్య ఆరోపణలు చేస్తే కఠిన చర్యలు: తితిదే

తిరుమల లడ్డూ ప్రసాదంపై సోషల్‌మీడియాలో దుష్ప్రచారం జరగడంపై తిరుమల తిరుపతి దేవస్థానం(తితిదే) స్పందించింది.



2 లో

## తెలంగాణకు ఐదు రోజుల పాటు వర్షసూచన



2 లో

నైరుతి రుతుపవనాలు మరింత విస్తరించడంతో తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి.

# సిఎంను కలిసిన కొత్త మంత్రులు

### అడ్లూలరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరిల కృతజ్ఞతలు



మాదిగ సామాజిక వర్గానికి రాష్ట్ర మంత్రివర్గంలో చోటు కల్పించినందుకు సిఎం రేవంత్‌ను కలిసిన పలువురు కృతజ్ఞతలుతెలిపారు. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ఆ సామాజిక వర్గం ఎమ్మెల్యేలు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యేలు మర్యాదపూర్వకంగా కలిసారు. ఇటీవలి మంత్రివర్గ విస్తరణలో అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరిలకు చోటు దక్కింది. అలాగే శాఖలను కూడా కేటాయించారు.

2లో..

### సిఎం రేవంత్‌ను కలిసిన సిపిఆర్‌వో మల్సూర్



సిఎం రేవంత్ రెడ్డికి కొత్తగా సీపీఆర్వో గా గుర్రం మల్సూర్ నియమితులయ్యారు.

2లో..

# అక్రిడేషన్ పాలసీని సరళీకృతం చేయాలి



### వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు సంజయ్

తెలంగాణలో జర్నలిస్టుల అక్రిడేషన్ల విధివిధానాలను వెంటనే ప్రకటించి, అర్హులైన వారందరికీ వీలైనంత త్వరగా కార్డులు ఇవ్వాలని వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు సంజయ్ ఉపాధ్యాయ డిమాండ్ చేశారు. అక్రిడేషన్ పాలసీని సరళీకృతం చేయాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం ఏడాది నుంచి ఈ అంశాన్ని తేల్చకపోవడం సమంజసం కాదన్నారు. తెలంగాణ పర్యటనలో భాగంగా శుక్రవారం హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు- చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

2లో..

# మాజీ మంత్రి కేటీఆర్‌కు మరోసారి ఏసీబీ నోటీసులు

భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్‌కు అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) మరోసారి నోటీసులు జారీ చేసింది.



2 లో

కరపత్రం
తెలుగు దిన పత్రిక
శనివారం జూన్ 14 2025

## బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి



- స్వాగతం పలికిన అదనపు కలెక్టర్లు,అధికారులు...

సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి

నిజామాబాద్ జిల్లా పలానాధికారి(కలెక్టర్)గా టి.వినయ్ కృష్ణారెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.సాయంత్రం 4.45 గంటల సమయంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం వద్దకు చేరుకున్న జిల్లా పాలనాధికారికి అదనపు కలెక్టర్లు సాదరంగా స్వాగతం పలికారు.నేరుగా తన చాంబర్ కు చేరుకున్న కలెక్టర్ అధికారికంగా బాధ్యతలు చేపట్టారు.అనంతరం అదనపు కలెక్టర్లు అంకిత్,కిరణ్ కుమార్,బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో తదితరులతో భేటీ అయ్యి జిల్లా స్థితిగతులు,స్థానిక పరిస్థితుల గురించి వారితో చర్చించారు. అంతకుముందు కొత్త కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా జిల్లా పాలనాధికారిని ఆయన ఛాంబర్లో వివిధ శాఖల అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి పరిచయం చేసుకున్నారు.అదనపు కలెక్టర్లతో పాటు ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్,కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్,అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు,ఉద్యోగ సంఘాల నాయకులు కలెక్టర్ కు పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు.

## కోటగల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం



సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి

జిల్లా కేంద్రంలోని కోటగల్లి శంకర్ భవన్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బడి బాటలో భాగంగా ఈనెల 13న శుక్రవారం నూతనంగా పాఠశాలలో నమోదైన విద్యార్థులచే సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సరస్వతి దేవి చిత్రపటానికి పూలమాలవేసి పూజలు చేశారు.ఈ కార్యక్రమానికి కోటగల్లి కాంప్లెక్స్ హెడ్మాస్టార్ మల్లేశం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.అనంతరం తల్లిదండ్రుల సమక్షంలో పిల్లలకు కొత్త పలకల మీద అ ఆ దిద్దించారు.బడిఈడు పిల్లల్ని బడికి పంపాలని తల్లిదండ్రులను కోరడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామచందర్ గైక్వాడ్,ఉపాధ్యాయులు సవిత,మమత,సౌందర్య,ముకుంద్,సంతోష్,నందినితో పాటు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## డ్రైనేజీలు ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలి.. కార్పొరేషన్ చైర్మన్

**కరపత్రం ప్రతినిధి బాన్సువాడ జూన్ 13**



బాన్సువాడ పట్టణంలో వర్షాకాలం దృష్ట్ డ్రైనేజీలు చెత్తాచెదారంతో నిండి పేరుకు పోకుండా డ్రైనేజీలను శుభ్రపరచాలని రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు అన్నారు. శు క్రవారం పట్టణంలోని ఎస్బిఐ బ్యాంక్ ఎదురుగా డ్రైనేజీ చెత్తాచెదారంతో నిండిపోవడంతో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులచే డ్రైనేజీని శుభ్రం చేయించారు. పట్టణంలో డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని మున్సిపల్ సిబ్బందికి సూచించారు. ప్రజా సమస్యల పట్ల చైర్మన్ కాసుల బాలరాజ్ పనితీరును ప్రజలు ప్రశంసిస్తున్నారు.

## గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు అరెస్ట్

- 184 గ్రాముల ఎండు గంజాయి స్వాధీనం...

సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి



నిజామాబాద్ నగర శివారులోని నాగారం ప్రాంతంలో గంజాయి విక్రయిస్తున్న ఇద్దరినీ ఎక్సైజ్ అధికారులు అరెస్టు చేశారు.వారి వద్ద నుండి 184 గ్రాముల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.నాగారం ప్రాంతంలోని జాకీర్ ఫామ్ హౌస్ లో పక్కా సమాచారం మేరకు ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్ అసిస్టెంట్ కమిషనర్ సోమిరెడ్డి ఆదేశాల మేరకు ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ సీఐ స్వప్న ఆధ్వర్యంలో శు క్రవారం ఉదయం దాడులు నిర్వహించారు.ఈ దాడులలో షేక్ షకీల్,ధాతూరంలను పట్టుకున్నట్లు సిఐ స్వప్న తెలిపారు.వీరిలో షేక్ షకీల్ వద్ద 134 గ్రాముల ఎండు గంజాయి లభించగా,మధుకర్ వద్ద కొనుగోలు చేసినట్లు విచారణలో తెలపడంతో అతని ఇంటిపై దాడి చేయగా అక్కడ 50 గ్రాముల ఎండు గంజాయి దొరికినట్లు వెల్లడించారు.ప్రస్తుతం మధుకర్ పరారీలో ఉన్నాడని,అతని కొరకు గాలింపు చర్యలు చేపట్టినట్లు స్వప్న తెలిపారు.షేక్ షకీల్,ధాతూరం వద్ద లభించిన గంజాయిని మధుకర్ వద్ద కొనుగోలు చేసినట్లు విచారణలో వెల్లడించారన్నారు.నిజామాబాద్ జిల్లాలో గంజాయ్ అమ్మకాలు,విక్రయాలపై ప్రత్యేక దృష్టి సాధించడం జరిగిందని,సమాచారం అందితే దాడులు నిర్వహిస్తామని ఆమె తెలిపారు.

## తెలంగాణకు ఐదు రోజుల పాటు వర్షసూచన

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: నైరుతి రుతుపవనాలు మరింత విస్తరించడంతో తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నాయి.. దీని ప్రభావంతో రాష్ట్రంలో ఐదు రోజులపాటు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురవనున్నాయి. ఈ మేరకు హైదరాబాద్ వాతావరణ విభాగం వెల్లడించింది. దక్షిణ, పశ్చిమ తెలంగాణ జిల్లాల్లో భారీ వర్షాలు కురవచ్చని.. గంటకు 40–50 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశముందని తెలిపింది. ఇవాళ ఉమ్మడి మహబూబ్‌నగర్, నిజామాబాద్, మెదక్, నల్గొండతో పాటు వికారాబాద్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే వీలుందని తెలిపింది.

హైదరాబాద్‌లో పలుచోట్ల వర్షం

రుతుపవనాల ప్రభావంతో హైదరాబాద్‌లో పలుచోట్ల వర్షం కురిసింది. బేగంబజార్, కోఠి, సుల్తాన్ బజార్, అబిడ్స్, బషీర్‌బాగ్, నాంపల్లి, లిబర్టీ, హిమాయత్‌నగర్, నారాయణగూడ, లక్డీకపూల్, ఖైరతాబాద్, ట్యాంక్‌బండ్ తదితర ప్రాంతాల్లో రోడ్లు జలమయమయ్యాయి. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు.

## అహ్మదాబాద్ చేరుకున్న ప్రధాని

మొదటిపేజీ తరువాయి

బ్రిటిష్ హైకమిషన్ అధికారులు కూడా నేడు అహ్మదాబాద్‌కు చేరుకున్నారు. ప్రమాద స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. జాగిలాల సాయంతో మృతదేహాల కోసం శిథిలాల కింద గాలిస్తున్నారు. ఈ ప్రమాద సమయంలో విమానంలో మొత్తం 242 మంది ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారు. వీరిలో 241 మంది ప్రాణాలు కోల్పోయారు. ఒకే ఒక్క ప్రయాణికుడు మృత్యుంజయుడిగా బయటపడ్డారు. గుజరాత్ మాజీ సీఎం, భాజపా నేత విజయ్ రూపాణీ కూడా ఈ ప్రమాదంలో మృతి చెందారు. ఇక, ఈ విమానం బీజే వైద్య కళాశాల మెడికోల వసతి గృహ సముదాయంపై కూలిన సంగతి తెలిసిందే. దీంతో అందులోని 24 మంది మృత్యువాత పడ్డారు. విమానంలో 169 మంది భారత పౌరులు కాగా.. 53 మంది బ్రిటన్‌వాసులు, ఇతర విదేశీయులు ఉన్నారు.

## మృత్యుంజయుడు రమేశ్ విశ్వాస్ వెల్లడి

మొదటిపేజీ తరువాయి

అహ్మదాబాద్‌లో చోటుచేసుకున్న ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం యావద్దేశాన్ని విషాదంలో ముంచెత్తింది. టేకాఫ్ అయిన కొద్ది నిమిషాలపై ఏఐ–171 విమానం కుప్పకూలడం తో 241 మంది ప్రాణాలు కోల్పోయారు. జరిగిందేమిటో తెలుసుకునే లోపు అందరి ప్రాణాలు అనంత వాయువుల్లో కలిసిపోయాయి. అయితే ఒక్కరు మాత్రం ఈ ప్రమాదం నుంచి ప్రాణాలతో బయపడి మృత్యుంజయుడుగా నిలిచారు. ఆ భయానక అనుభవాన్ని మీడియాతో పంచుకున్నారు. విమానం కూలిపోయిన భయానక క్షణాలను తలుచుకుని భారత సంతతికి చెందిన 40 ఏళ్ల బ్రిటిష్ పౌరుడు రమేష్ విశ్వాస్ కుమార్ రమేష్ చిగురుటాకులా వణికిపోయారు. ప్రస్తుతం ఆసుపత్రులో ఆయన చికిత్స పొందుతున్నారు. అకస్మాత్తుగా భవంతిలోకి విమానం దూసుకుపోయి పేలిపోయిందని, సెకండ్లలోనే అంతా జరిగిపోయిందని తెలిపారు. తన సీటు సమీపంలో భారీ డ్యామేజ్ జరిగిందని అన్నారు. సీటు ఊడిపోవడం తో పక్కకు పడడంతో తాను బతికానని అన్నారు. అనూహ్య రీతిలో ప్రాణాలతో బయటపడ్డారు విశ్వాస్ కుమార్ రమేశ్. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన.. ప్రమాద క్షణాలను గుర్తుచేసుకున్నారు. విమానం కూలగానే తాను కూర్చున్న సీటు– ఊడి పడిందని, అందువల్లే తాను బతికిబయటపడ్డానన్నారు.

నేను విమానం నుంచి దూకలేదు. టేకాఫ్ అయిన కాసేపటికే విమానం ముక్కలైంది. నా సీటు విరిగిపోవడం తో దూరంగా ఎగిరిపడ్డా. అందుకే విమానంలో చెలరేగిన మంటలు నాకు అంటుకోలేదని విశ్వాస్ కుమార్ చికిత్స సమయంలో వైద్యులకు తెలిపారు. ఈ ప్రమాదంలో ఆయన శరీరంపై పలుచోట్ల గాయాలు అయ్యాయి. వాటినుంచి కోలుకుంటున్న ఆయన తాజాగా మీడియాతో మాట్లాడారు. అంతా నా కళ్ల ముందే జరిగింది. ఎలా బతికానో నాకే అర్థం కాలేదు. విమానం కింద పడగానే నేను కూడా చనిపోయానని అనుకున్నా. కళ్లు తెరిచి చూసేసరికి హాస్టల్ భవనం శిథిలాల్లో ఉన్నా. శిథిలాల నుంచి మెల్లగా నడుచుకుంటూ వెళ్లా. మంటల ధాటికి నా ఎడమ చేయికి గాయమైంది‘ అని విశ్వాస్ తెలిపారు. అహ్మదాబాద్ సివిల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఈ ప్రయాణికుడిని శుక్రవారం ప్రధాని మోదీ పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. విశ్వాస్‌కు ఎలాంటి ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారు. బ్రిటన్‌లో నివాసముంటున్న విశ్వాస్‌కుమార్.. గుజరాత్‌లోని తన కుటుంబానికి కలిసేందుకు వచ్చారు. తిరుగు ప్రయాణంలో ఈ ఘటన చోటు–చేసుకుంది. ప్రమాదం జరిగిన ఎయిరిండియా విమానంలోని 11–ఏ సీటు–లో విశ్వాస్ కుమార్ కూర్చున్నారు. ప్రమాదం అనంతరం రక్తపుమరకలతో నడుచుకుంటూ వచ్చి ఆయన అంబులెన్సు ఎక్కారు. ఆ దృశ్యాలు వైరల్‌గా మారాయి.

గురువారం జరిగిన ఈ ప్రమాదంలో విమానంలోని 241 మంది ప్రాణాలు కోల్పోగా.. విశ్వాస్ ఒక్కడే మృత్యుంజయుడిగా బయటపడ్డారు. ఈ ప్రమాదం వల్ల బీజే వైద్య కళాశాల వసతిగృహంలో మరో 24 మంది మృతి చెందారు.

## విమాన ప్రమాదంతో అంటుకున్న ఇంధనం

మొదటిపేజీ తరువాయి



గతంలో మేం ఎన్నో సహాయక చర్యలు చేపట్టాం. కానీ, ఇలాంటి విపత్తును ఇంతకుముందెప్పుడూ చూడలేదు. విమానంలోని ఇంధన ట్యాంక్ పేలిపోవడంతో అగ్నిగోళం ఏర్పడింది. క్షణాల వ్యవధిలోనే అక్కడి ఉష్ణోగ్రత 1000 డిగ్రీల సెల్సియస్‌కు పెరిగింది. దీంతో బయటపడే అవకాశం లేకుండా పోయింది. మేం పీపీఈ కిట్లు– వేసుకొని ఘటనాస్థలానికి చేరుకున్నా.. వేడి తీవ్రత చాలా ఎక్కువగా ఉండటంతో సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం కలిగింది. పక్షులు, శునకాలు కూడా పారిపోలేనంత స్థాయిలో ఉష్ణోగ్రత ఉంది. ప్రమాదం జరిగిన ప్రాంతంలో పలు పక్షులు, శునకాలు కాలిబూడిదయ్యాయి. ఎటుచూసినా శిథిలాలే కన్పించాయి. వాటి కింద తీవ్రంగా కాలిపోయిన ప్రయాణికులను గుర్తించడం సవాల్‌గా మారిందని మరో అధికారి ఆ భయానక దృశ్యాలను గుర్తుచేసుకున్నారు.ఈ ప్రమాదంలో విమానంలోని 241 మందితో పాటు– వైద్యకళాశాల హాస్టల్‌లో ఉన్న 24 మంది ప్రాణాలు కోల్పోయారు. వీరి మృతదేహాలకు అహ్మదాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో శవపరీక్ష నిర్వహించారు. ప్రమాదం ధాటికి చాలా మృతదేహాలు గుర్తుపట్టలేనివిధంగా కాలిపోయాయి. దీంతో డీఎన్ఏ పరీక్షలు నిర్వహించి మృతదేహాలను కుటుంబసభ్యులకు అప్పగిస్తున్నారు.

## సిఎం రేవంత్‌ను కలిసిన సిపిఆర్‌వో మల్సూర్

మొదటిపేజీ తరువాయి

సిఎం రేవంత్ రెడ్డికి కొత్తగా సీపీఆర్వో గా గుర్రం మల్సూర్ నియమితులయ్యారు. గతంలో అనేక కీలక పదవులు నిర్వహించిన మల్సూర్ నాటి కేంద్రమంత్రి వేణుగోపాలాచారి వ్వవ పిఎస్‌గా కూడా పని చేశారు. తనను సిపిఆర్‌వోగా నియమించిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సిఎం మల్సూర్‌ను అభినందించారు. ఇప్టపి వరకు సిపిఆర్‌వోగా పనిచేసిన అయోధ్యారెడ్డి సమాచార కమిషనర్‌గా నియమితులయ్యారు.

## మాజీ మంత్రి కేటీఆర్‌కు మరోసారి ఏసీబీ నోటీసులు

మొదటిపేజీ తరువాయి



హైదరాబాద్: భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్‌కు అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) మరోసారి నోటీసులు జారీ చేసింది. ఈనెల 16న ఉదయం 10 గంటలకు విచారణకు రావాలని నోటీసులులో పేర్కొంది. ఫార్ములా– ఈరేసు కేసులో విచారణకు హాజరుకావాలని తెలిపింది. మే 26నే ఈ కేసులో విచారణకు హాజరు కావాలని ఏసీబీ నోటీసులు ఇచ్చింది. విదేశీ పర్యటన షెడ్యూల్ ఉందని.. తిరిగి వచ్చాక హాజరవుతానని కేటీఆర్ సమాధానం ఇచ్చారు. తాజాగా ఇప్పుడు విచారణకు హాజరు కావాలని కేటీఆర్‌కు ఏసీబీ మరోసారి నోటీసులు ఇచ్చింది.

ఏసీబీ నోటీసులపై కేటీఆర్ స్పందించారు. ఫార్ములా–ఈ కేసులో ఈనెల 16న ఏసీబీ విచారణకు సహకరిస్తానని తెలిపారు. “బాధ్యత గల పౌరుడిగా విచారణకు హాజరవుతా. పాలన చేతకాక ప్రజల దృష్టి మళ్లించే యత్నం ఇది. ఓటుకు నోటు కేసులో సీఎంను కూడా ఏసీబీ విచారిస్తోంది. సీఎం రేవంత్‌రెడ్డికి సవాల్ విసురుతున్నా. ఇద్దరం ఏసీబీ విచారణ ఎదుర్కొంటున్నాం. లై డిటెక్టర్ పరీక్షలకు నేను సిద్ధం.. మీరు సిద్ధమా? జడ్జి సమక్షంలో ఇద్దరం లై డిటెక్టర్ పరీక్షలు చేయించుకుందాం. టీవీల్లో లైవ్‌గా చూపిద్దాం. లైడిటెక్టర్ పరీక్షలు చూసి ఎవరు నేరస్థులో ప్రజలే నిర్ణయిస్తారు. నాతో పాటు లై డిటెక్టర్ పరీక్షలు చేయించుకునే ధైర్యం ఉందా? పదే పదే విచారణలతో ప్రజాధనం వృథా ఎందుకు?” అని కేటీఆర్ ప్రశ్నించారు.

## అక్రిడేషన్ పాలసీని సరళీకృతం చేయాలి

మొదటిపేజీ తరువాయి

పటిష్ఠమైన ఇన్సూరెన్స్, ఆసుపత్రులలో ఉచిత చికిత్స, ఆరోగ్య కార్డులు తదితర అంశాలతో పాటు– తెలంగాణ పాత్రికేయుల సమస్యలపై ముఖ్యమంత్రిని కలిసి త్వరలో వినతిపత్రం ఇవ్వనున్నట్లు– సంజయ్ పేర్కొన్నారు. రైళ్లు, విమానాల టికెట్లలో జర్నలిస్టులకు రాయితీ ఇవ్వాలని, టోల్ ఛార్జీలను పూర్తిగా రద్దు చేయాలని తాము పోరాడుతున్నట్లు తెలిపారు. సెప్టెంబరులో దిల్లీలో భారీ ర్యాలీ నిర్వహించి, ఈ అంశాలను ప్రధాని నరేంద్ర మోదీకి విన్నవిస్తామని చెప్పారు. జర్నలిజం ప్రింట్ మీడియా నుంచి మొదలై వివిధ రూపాలకు విస్తరించినందున పాత చట్టాలను సవరించాల్సిన అవసరం ఉందన్నారు. ఆ ప్రక్రియలో పాత్రికేయులకూ భాగస్వామ్యం కల్పించాలని కోరారు. ఎమ్మెల్యేలు, మంత్రులు, గెజిటెడ్ అధికారులకు కల్పించే సౌకర్యాలను జర్నలిస్టులకు వర్తింపజేయాలన్నారు. ప్రస్తుతం దేశంలోని 16 రాష్ట్రాల్లో తమ పాత్రికేయుల సంక్షేమం కోసం కృషి చేస్తున్నామని, దేశంలోని అన్ని రాష్ట్రాల్లో తమ సభ్యులు ఉన్నారని సంజయ్ ఉపాధ్యాయ తెలిపారు. జాతీయ స్థాయిలో బీఎంఎస్‌కు అనుబంధంగా పనిచేస్తున్నామని, త్వరలో నేపాల్‌కు కూడా విస్తరించబోతున్నట్లు– వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డబ్ల్యూజేఐ రాష్ట్ర అధ్యక్షుడు రాణా ప్రతాప్, ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు అనిల్ దేశాయ్, సిద్ధిరెడ్డి శ్రీనివాసరెడ్డి , కార్యదర్శి క్రాంతి, హైదరాబాద్ సిటీ– అధ్యక్షుడు బాలకృష్ణ పాల్గొన్నారు. జాతీయ విద్యా విధానం–2020, మీడియా పాత్ర అనే అంశంపై డబ్ల్యూజేఐ ఆధ్వర్యంలో శనివారం ఉదయం ఉస్మానియా యూనివర్సిటీలో జాతీయ సెమినార్ నిర్వహించనున్నట్లు– డబ్ల్యూజేఐ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు నందనం కృపాకర్ తెలిపారు. సాయంత్రం 5 గంటలకు ఉత్తమ జర్నలిస్టులకు పురస్కార ప్రదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు– చెప్పారు. రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

## శ్రీవారి లడ్డూ ప్రసాదంపై అసత్య ఆరోపణలు చేస్తే కఠిన చర్యలు: తితిదే

మొదటిపేజీ తరువాయి

తిరుమల: తిరుమల లడ్డూ ప్రసాదంపై సోషల్‌మీడియాలో జరుగుతున్న దుష్ప్రచారంపై తిరుమల తిరుపతి దేవస్థానం(తితిదే) స్పందించింది. తెలంగాణలోని రంగారెడ్డి జిల్లాకు చెందిన నవీన్ కుమార్ చేస్తోన్న ఆరోపణలను ఖండించింది. అవన్నీ అవాస్తవమని పేర్కొంది.

“జూన్ 8న స్వామివారి లడ్డూ ప్రసాదం తినేటప్పుడు నోటిలో గాయమైందని సదురు వ్యక్తి ఆరోపణలు చేశారు. వెంటనే స్పందించిన తితిదే సిబ్బంది అతడిని అంబులెన్స్‌లో తిరుమలలోని అశ్విని ఆసుపత్రిలో చేర్చి వైద్య పరీక్షలు చేశారు. అనంతరం స్విమ్స్‌లో కూడా వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆ వ్యక్తి ప్రసాదం తింటూ.. తన నాలుకను తానే కొరుక్కోవడంతో నాలుకకు చిన్న గాయమైందని వైద్య పరీక్షల్లో తేలింది. అయినా, తితిదే నుంచి నష్టపరిహారం పొందాలనే దురుద్దేశంతో సదురు వ్యక్తి లడ్డూ ప్రసాదంపై సోషల్‌మీడియాలో అసత్య ఆరోపణలు చేస్తున్నట్టు గుర్తించాం. అతడి ఆరోపణలు తితిదే తీవ్రంగా ఖండిస్తున్నాం. ప్రజలను గందరగోళానికి గురిచేసేలా దురుద్దేశపూరిత చర్యకు పాల్పడిన నవీన్‌పై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం”అని తితిదే ఓ ప్రకటనలో పేర్కొంది.

# పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం



- అక్షరాభ్యాసం చేయిస్తున్న ఎంఈఓ మధు



- అక్షరబాస్యం చేయిస్తున్న ఉపాధ్యాయులు



- పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎంఈఓ

- గాజెంగి మహేశ్వర్, కరపత్రం మెటుపల్లి

జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని గోదూర్,తిమ్మాపూర్,యామాపూర్,వేములకుర్తి,డబ్బ, అమ్మక్క పేట తదితర గ్రామాలలోని ప్రాథమిక పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో భాగంగా ఈరోజు నూతనంగా 1వ తరగతిలో జాయిన్ అయిన పిల్లలకు మండల విద్యాధికారి బండారి మధు గారు శుక్రవారం స్వయంగా అక్షరాభ్యాసం చేయించారు.పిల్లలకు ఉచితంగా పలకలు, పుస్తకాలు మరియు యూనిఫామ్స్ మండల విద్యాధికారి బండారి మధు గారు అందజేశారు.ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఎంఈఓ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన ఉచిత విద్య లభిస్తుందని సుశిక్షితులైన ఉపాధ్యాయులు ఉన్నారని, ఉచిత పాఠ్యపుస్తకాలు ఉచిత ఏకరూప దుస్తులు, ఉచిత నోటు పుస్తకాలు ప్రభుత్వం అందిస్తుందని .. కావున విద్యార్థులు తల్లిదండ్రులు అందరు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి వారి సర్వతోముఖాభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలోఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పలు పార్టీల నాయకులు, అంగన్వాడీ టీచర్లు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మంగళ సూత్రం కు మంగళం పాడిందా!

- కీర్తి సురేష్ మెడలో కనిపించని తాళిబొట్టు

మహేందర్ కూరపాటి, కరపత్రం హైద్రాబాద్ సిటి

హీరోయిన్ కీర్తి సురేష్ పెళ్లి గతేడాది ఘనంగా జరిగిన సంగతి తెలిసిందే. డిసెంబర్ 12న అతి కొద్దిమంది సమక్షంలో కీర్తి సురేశ్ వివాహం జరిగింది.తన ప్రియుడు ఆంటోనీనే కీర్తి సురేశ్ వివాహం చేసుకుంది. తన 15 ఏళ్ల ప్రేమను పరిచయం చేస్తూ మహానటి అందరికీ సర్ ప్రైజ్ ఇచ్చింది. కాలేజ్ డేస్ నుంచే లవ్ స్టోరీ నడిపించిన కీర్తి తాను సినిమాల్లోకి వచ్చి స్టార్ హీరోయిన్ అయినా కూడా ఆ ప్రేమను కొనసాగించింది. తమ ప్రేమను పెళ్లిగా మార్చుకుంది కీర్తి సురేశ్. తన పెళ్లికి కొద్ది రోజుల క్రితమే తన ప్రేమికుడు ఆంటోనీతో కీర్తి తన లవ్ కన్ఫర్మ్ చేసింది.గోవాలో డిసెంబర్ 12న మ్యారేజ్ జరిగింది. డిసెంబర్ 11-12 తేదీల్లో గోవాలో వీరి డెస్టినేషన్ వెడ్డింగ్ జరిగింది. పెళ్లికి సంబంధించిన పనులన్నీ కీర్తి సురేష్ దగ్గరుండి చూసుకుంది.

- మొదట హిందూ సంప్రదాయం ప్రకారం పెళ్లి చేసుకున్న కీర్తి సురేష్, తర్వాత తన భర్త ఆంటోనీ సంప్రదాయం ప్రకారం క్రిస్టియన్ మ్యారేజ్ చేసుకుంది



ఇక పెళ్లి తతంగం ముగియగానే కీర్తి సురేశ్ తిరిగి తన సినిమా షూటింగ్‌ల్లో పాల్గొంటున్నది.

ప్రస్తుతం కీర్తి సురేశ్ ఖాతాలో నాలుగు సినిమాలు ఉన్నాయి. అలాగే మరో బాలీవుడ్ సినిమాకు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు తెలుస్తోంది.ఇదిలా ఉంటే కీర్తి సురేశ్ ప్రస్తుతం భర్తతో కలిసి వెకేషన్‌ను ఎంజాయ్ చేస్తోంది. భర్తతో కలిసి అమ్మడు మాల్దీవులకు వెళ్లింది. దీనికి సంబంధించిన ఫొటోలను తన సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఇక్కడ వరకు అంతా బాగానే ఉన్నప్పటికీ..

- ఆమె మెడలో తాళిబొట్టు కనిపించకపోవడంతో నెటిజన్లు కీర్తి సురేశ్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు

హిందూ స్త్రీ ఇతర మతస్తున్ని పెళ్లి చేసుకున్నా మతం మారాల్సిందే..హిందూ యువకుడు ఇతర మత స్త్రీని పెళ్లి చేసుకున్నా తన మతం వదులుకోవాల్సిందేనా! ..కీర్తి సురేష్ క్రైస్తవ మతాచారాన్ని పాటించడం ఆమెకు ఉన్న హక్కు..ఆమె హిందూ మతం వదులుకుంటే మొదట హిందూ ఆచారం ప్రకారం ముందు తాళి కట్టుకోవడం ఎందుకు? సినిమా ఇండస్ట్రీ లో హిందీ హీరోయిన్ నర్గీస్ ముస్లిం మతస్తురాలు. ఆమె మాత్రమే తన భర్త సునీల్ దత్ ను మతం మార్చలేదు.వారి కొడుకు సంజయ్ దత్ ను కూడా స్వేచ్ఛగా హిందువుగా పెంచింది.ఇంకా ఏమైనా ఉదాహరణలు ఉన్నాయేమో వెతుక్కోవాల్సిందే.ఇక...కీర్తి సురేష్, భర్త మతాచారాల కొరకు తాళి తీసేసిందా?సినిమాల షూటింగ్ కొరకు తాళి తీసేసిందా?

**ఈ ప్రశ్నకు ఆమె జవాబు ఇవ్వదు..**
**ఎవరికి వారు సమాధానం వెతుక్కోవాల్సిందే.**

# మాదక ద్రవ్యాలపై అవగాహన ర్యాలీ...



సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి

డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించాలని పట్టణ ఎస్.హెచ్.ఓ. వెంకటనారాయణ ప్రజలకు సూచించారు. మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా శు క్రవారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా నుండి కొత్త



బస్ స్టాండ్ వరకు ప్ల కార్డులు చేత పట్టుకుని ప్రజలతో కలిసి పోలీస్ సిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాదక ద్రవ్యాల వినియోగంతో జరిగే అనర్థాల గురించి వివరించారు. డ్రగ్స్ వినియోగంతో అనారోగ్యం పాలవడంతో పాటు చట్ట పరంగా శిక్షకు గురి కావాల్సి ఉంటుందన్నారు.సాలూర మండలంలో బోధన్



నియోజకవర్గం సాలూర మండల కేంద్రంలో రూరల్ సీఐ విజయ్ బాబు ఆధ్వర్యంలో డ్రగ్స్ కు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఐలు భాస్కరాచారి, మచ్చేందర్ రెడ్డి, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# జిల్లా విద్యాధికారి చేతుల మీదుగా విద్యార్థులకు అక్షరాభ్యాసం...



సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి

బోధన్ మండలంలోని భవానిపేట్ గ్రామంలో గల




మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ చేతుల మీదుగా శు క్రవారం సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని పేర్కొన్నారు. పాఠశాలకు గదులు, మరుగుదొడ్లు నిర్మించిన రుద్ర ఫౌండేషన్ కు కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాలలో విద్యార్థులను చేర్పించుటకు కృషిచేసిన గ్రామ యువకులు అందరికీ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోధన్ మండల విద్యాధికారి నాగయ్య, ఎంపీడీవో బాలగంగాధర్ తిలక్, ఉపాధ్యాయుడు కార్తీక్ సిఆర్పి విజయ్, రుద్ర ఫౌండేషన్ ప్రతినిధి కిషోర్ చౌదరి, గ్రామ యువకులు భూమేష్,రాజు,స్వామి, శివ తదితరులు పాల్గొన్నారు.

# యోగా ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలి... రఘువీర్ గురూజీ



**కరపత్రం ప్రతినిధి బాన్సువాడ జూన్ 13**



యోగ ద్వారా మానసిక ప్రశాంతతో పాటు మానసిక దృఢత్వం ఏర్పడుతుందని పతాంజలి యోగ రఘువీర్ గురూజీ అన్నారు. శుక్రవారం బాన్సువాడ పట్టణంలోని ఆర్య సమాజ్ లో పతాంజలి యోగాసమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత యోగ శిబిరంలో మూడోరోజు యోగ పట్ల అవగాహన కల్పిస్తూ, యోగాసనాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా మన ఆహార అలవాట్లను మార్చుకోవడంతోపాటు ప్రతిరోజు యోగా, ధ్యానం చేయడం వల్ల ఎంతో ప్రయోజనాలు ఉంటాయన్నారు. చిన్ననాటి నుండే చిన్నారులకు యోగ, మన సంస్కృతి సాంప్రదాయాల పట్ల అవగాహన కల్పించినట్లైతే ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.

## జిల్లా కలెక్టర్ కృష్ణారెడ్డి ని కలిసిన సబ్ కలెక్టర్...

సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి



నిజామాబాద్ జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డిని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. నిజామాబాద్ జిల్లా కలెక్టర్ గా పదవి భాధ్యతలు స్వీకరించిన వినయ్ కృష్ణారెడ్డిని నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందించి శుభాకాంక్షలు తెలిపారు.

# కోరుట్లలో ఉచిత మెగా వైద్య శిబిరం

కొండబత్తిని అమర్ నాథ్, కరపత్రం కోరుట్ల టౌన్



కోరుట్ల పట్టణంలో 100 రోజుల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పారిశుద్ధ్య కార్మికులుగా విధులు నిర్వహిస్తున్న కార్మికులకు మరియు SHG మహిళలకు కోరుట్ల మున్సిపాలిటీలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది.హెల్త్ క్యాంపు నిర్వహించిన గవర్నమెంట్ హాస్పిటల్ డాక్టర్ కి DM & HO మరియు సిబ్బందికి మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# మెట్ పల్లి లో భూభారతి రెవెన్యూ సదస్సు కార్యక్రమం




**గాజెంగి మహేశ్వర్, కరపత్రం మెటుపల్లి**

జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినటువంటి భూభారత్ కార్యక్రమం శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణానికి సంబంధించిన ప్రజలు తమ భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు ఫిర్యాదులు ఎమ్మార్వోకి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జట్టి లింగం, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ లు ఎర్రల హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

# విమాన ప్రమాద మృతులకు నివాళులు...

సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి

గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్ లో జరిగిన విమాన దుర్ఘటనకు సంతాపం తెలియజేస్తూ బోధన్ పట్టణంలో వివిధ ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో శు క్రవారం సాయంత్రం క్యాండిల్ ర్యాలీ నిర్వహించి నివాళులు అర్పించారు. ఈ ర్యాలీలో బోధన్ మండల విద్యాశాఖ అధికారి నాగయ్య పొతంగల్ మండల విద్యాశాఖ అధికారి శంకర్, మోస్రా మండల విద్యాశాఖ అధికారి నాగనాథ్, పి.ఆర్.టి.యు నాయకులు ఎంబెల్లి శంకర్, తపస్ రాష్ట్ర నాయకులు కర్ని శంకర్, ప్రధానోపాధ్యాయులు సాయిలు, రత్నాకర్, వివిధ మండలాల వివిధ సంఘాల బాధ్యులు గంగాధర్, సాయిలు, ఉదయ్, చందర్, లక్ష్మణ్, నాగనాథ్, నగేష్, అభయంధర్,మహిళా ఉపాధ్యాయులు భారతి, శ్రీలక్ష్మి, వాసవి,ప్రాథమిక సభ్యులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించి బంగారు భవిష్యత్తుకు పీటలు వేయాలి

- జిల్లా విద్యాధికారి రేణుకాదేవి, మండల విద్యాధికారి వెంకట్

**దోమ /కరపత్రం ప్రతినిధి**

దోమ మండల పరిధిలోని మోత్కూరు ప్రభుత్వ పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం ప్రాథమిక పాఠశాల మోత్కూరు నందు నిర్వహించారు. సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యా యులు కే.పాండు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా విద్యా ధికారి రేణుకా దేవి,మండల విద్యాధికారి ఇ.వెంకట్ రావడం జరిగింది. ఈ సందర్భంగా డిఇఓ రేణుకా దేవి మాట్లాడుతూ.. ప్రైవేటు పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో టీ ఎల్ ఎం ఆధారిత ఎఫ్ ఎల్ ఎన్ ద్వారా నైపుణ్యం అనుభవం గల ఉపాధ్యాయులచే నాణ్యమైన బోధన అభ్యసన జరుగుతుందని కావున గ్రామస్తులందరూ మీ మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి వారి



బంగారు భవితకు బాటలు వేయాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దోమ మండల విద్యాధికారి వెంకట్ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో ఈ విద్యా సంవత్సరం నుండి కంప్యూటర్ ఆధారిత ఏఐ ద్వారా బోధన అభ్యసన జరుగుతుందని ఉచిత పుస్తకాలు వర్క్ బుక్కులు తో పాటు నోటు పుస్తకాలు ఉచిత ఏకరూప దుస్తులను అందించడం జరుగుతుందని పిల్లల అభివృద్ధి కోసమే నిరంతరం తప్పిస్తున్నామని తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించాల్సిందిగా సూచించడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాండు మాట్లాడుతూ... బడి బాటలో భాగంగా ఇంటింటికి తిరిగి బడి ఈడు



పిల్లలను గుర్తించి బడిలో చేర్పించేలా అవగాహన కల్పించామని ప్రాథమిక పాఠశాలకు అనుబంధంగా పూర్వ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు గురించి విద్యార్థుల్లో తల్లిదండ్రులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారని తెలియజేశారు. పాఠశాలలో విద్యార్థుల సంపూర్ణ మూర్తిమత్వ అభివృద్ధికై నిరంతరం పాఠశాలలో పనిచేస్తున్నామని కావున తల్లిదండ్రులు పిల్లలను పాఠశాలలో చేర్పించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్పర్సన్లు రేనమ్మ , సుజాత, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు గౌడ్, జెడ్పి హెచ్ఎస్ మోత్కూర్ ఇంచార్జ్ బాలరాజు తదితరులు పాల్గొనడం జరిగింది.

## పరిగి లో ఘనంగా సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాలు

**పరిగి కరపత్రం ప్రతినిధి జూన్ 13**

పరిగి మండలంలోని ప్రాథమిక పాఠశాల బాలురు,ప్రాథమిక పాఠశాల బాలికలు పరిగి లో అదేవిధంగా ప్రాథమిక పాఠశాల పరిగి బాలుర పాఠశాలలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి ఎం.గోపాల్ హాజరయ్యారు...అలాగే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మార్కెట్ కమిటీ చైర్మన్ భూమన్న గారి పరుశురాం రెడ్డి ,డీసీసీ ప్రధాన కార్యదర్శి హనుమంతు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అయూబ్ , పరిగి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎర్రగడ్డ పల్లి కృష్ణయ్య, జడ్.పి.హెచ్.ఎస్ పరిగి (జి) గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కృష్ణా రెడ్డి కాంగ్రెస్ నాయకులు ఘనేముని శ్రీనివాస్,బీ.మహిపాల్, మాణిక్యం , కుడుముల యాదయ్య చిన్న నరసింహులు, ఉప్పరి శివకుమార్, బుర్కనిబాలకృష్ణ, సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమనికి విచ్చేసిన మండల విద్యాధికారి ఎం.గోపాల్ మాట్లాడుతూ.. నూతన విద్యా సంవత్సరంలో బడి ఈడు పిల్లలందరినీ పాఠశాలలో జాయిన్ చేసి విద్యార్థులకు మంచి విద్యను అందించాలని, విద్యార్థికి ప్రభుత్వం ద్వారా ఉచితంగా ఇవ్వబడు చున్నటువంటి ఉచిత దుస్తులు, ఉచిత నోట్ బుక్కులు, ఉచిత పాఠ్య పుస్తకాలు, ఉచిత మధ్యాహ్న భోజన కార్యక్రమాలు



సక్రమంగా అందించి విద్యార్థి ఎదుగుదలకు తోడ్పడాలని ఉపాధ్యాయులకు సూచించడం జరిగింది. ప్రతి విద్యార్థి కూడా మంచి విద్యను అభ్యసించి ప్రతి ఒక్క విద్యార్థి తన యొక్క తల్లిదండ్రులకు, పాఠశాలకు, తమ గ్రామానికి మంచి పేరు తీసుకొచ్చే విధంగా విద్యార్థులను తయారు చేసే విధంగా విద్యార్థి తల్లిదండ్రు లను, విద్య నేర్పించే ఉపాధ్యా యులకు కూడా చెప్పడం జరిగింది. ప్రైవేటు పాఠశాలల కంటే కూడా ప్రభుత్వ పాఠశాలలోనే మంచి అర్హత గల ఉపాధ్యాయులు ఉన్నారని కావున ప్రభుత్వ బడులకి విద్యార్థులను పంపించాలని అక్షరాభ్యాస కార్యక్రమానికి హాజరైన తల్లిదండ్రులకు మండల విద్యాధికారి గోపాల్ చెప్పడం జరిగింది.....ప్రతి విద్యార్థి కూడా చక్కగా చదువుకునేందుకు పాఠశాలలో అన్ని వసతులు సౌకర్యాలను అందించాలని,వారి ఎదుగుదలలో చదువు యొక్క ప్రాముఖ్యత గురించి అంశాలను బాగా బోధించి వారిని ఉన్నత విద్యావంతులుగా తయారు చేసే బాధ్యత



ఉపాధ్యాయుల పైన ఉన్నదని సూచించడం జరిగింది. విద్యార్థి తల్లిదండ్రులు కూడా తమ పిల్లల్ని ఇంటి దగ్గర కచ్చితంగా హెూంవర్క్ చేయించాలని, ఒకవేళ విద్యార్థి చదువులో వెనకబడి ఉంటే ప్రతినెల పేరేంటి టీచర్ మీటింగ్ ప్రతి పాఠశాలలో కూడా నిర్వహించబడుతుంది కావున వెనకబడి ఉన్నటువంటి విద్యార్థి యొక్క విద్య స్థాయిని పాఠశాల ప్రధానోపాధ్యాయునికి ఉపాధ్యా యులకు వివరించి వారి ద్వారా వాడి విద్యా స్థాయి పెంచే విధంగా చూడాలని కూడా చెప్పడం జరిగింది. కావున తల్లిదండ్రుల ఫోద్బలం కూడా ఉండాలని అప్పుడే క్లాసులో కూడా ఉపాధ్యాయులు చెప్పే పాఠ్యాంశాలను శ్రద్ధగా విని నేర్చుకుంటారని చెప్పడం జరిగింది.

## ప్రతి పేదవాడి సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి**

**పరిగి కరపత్రం ప్రతినిధి జూన్ 13**

పరిగి పట్టణంలోని ప్రజా భవన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరిగి మండలంలోని పలు గ్రామాలకు చెందిన 269 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్ లను స్థానిక నాయకులు, అధికారులతో కలిసి పరిగి ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి అందజేశారు. ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ పత్రాలను తీసుకున్న లబ్ధిదారులు (మహిళలు) ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో ఉన్న నిరుపేదలందరికీ దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. పేదవారి సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం ముందుకు అడుగులు వేస్తుందని,ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలను అర్హులైన నిరుపేదల అందరికీ అందే



విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో 7 లక్షల కోట్ల రూపాయల అప్పులు చేసి రాష్ట్రాన్ని దివాళా తీసింది, రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికీ చిత్తశుద్ధితో అభివృద్ధి, సంక్షేమ ఫలాలను అమలు చేస్తున్నామని,పేద వాడి కలలను నిజం చేయడానికి ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని ఎమ్మెల్యే అన్నారు. ఇళ్లు రానివారు బాధపడొద్దు,రెండో విడతలో అందరికి ఇస్తాం అని ఇందిరమ్మ ఇళ్ల పథకం నిరంతర ప్రక్రియ అని అన్నారు. రాష్ట్రంలో పేదోడు సన్నబువ్వ



తినాలనే సంకల్పంతో రేషన్ కార్డు ద్వారా సన్నబియ్యం అందిస్తున్నాం. గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు అని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే వారికి అతి తక్కువ ధరకే స్టీలు, సిమెంటు అందించే విధంగా కంపెనీలతో మాట్లాడుతున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిగి మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాం రెడ్డి,పట్టణ అధ్యక్షులు ఎర్రగడ్డ పల్లి కృష్ణ,కాంగ్రెస్ పార్టీ నాయకులు దండు అశోక్, రాజ పుల్లారెడ్డి, తౌరియా నాయక్, అయూబ్, ఆనంద్, నాగవర్ధన్, వెంకటేష్, శ్రీధర్, అధికారులు,మహిళా కాంగ్రెస్ నాయకురాలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్య తోనే విద్యార్థుల భవిష్యత్తు

- కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన సౌకర్యాలు
- షాద్నగర్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ నడి కూడా సరిత యాదగిరి యాదవ్

**కరపత్రం ప్రతినిధి /13/6 షాద్ నగర్ టౌన్:**

షాద్ నగర్ టౌన్: విద్యతోనే విద్యార్థుల భవిష్యత్తు సాధ్యమవుతుందని.. నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని షాద్నగర్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ నడి కూడ సరిత యాదగిరి యాదవ్ అన్నారు. షాద్నగర్ మున్సిపల్ పరిధిలోని 22 వ వార్డు రతన్ కాలనీలోని పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సుధాకర్





ఏర్పాటుచేసిన "విద్యార్థులకు అక్షరాభ్యాసం " కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక మాజీ కౌన్సిలర్ నడి కూడా సరిత యాదగిరి యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్య తోనే విద్యార్థుల భవిష్యత్తు ఉంటుందని అన్నారు బడుగు, బలహీన వర్గాలకు చెందిన బాల బాలికలకు నేడు అక్షరాభ్యాసం చేయించడం చాలా సంతోషంగా ఉందని, అన్నారు. విద్యార్థులు చక్కగా చదువుకొని తమ తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకొచ్చి, భవిష్యత్తులో గొప్పగా బతకాలని నేటి బాలలే రేపటి పౌరులని ఆమె ఆకాంక్షించారు. అక్షరాభ్యాసం కార్యక్రమం పండుగ వాతావరణం లా జరగడం చాలా సంతోషం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో, ప్రభుత్వ పాఠశాలలో సౌకర్యాలు మెరుగయ్యాయని నడికుడ సరిత యాదగిరి యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు సుధాకర్ సార్, అంజు. టీచర్, సమంత టీచర్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లా నూతన కలెక్టర్ గా పి. ప్రావీణ్య ఐ ఏ ఎస్ బాధ్యతలు స్వీకరణ



**కరపత్రం ప్రతినిధి జూన్ 13 సంగారెడ్డి జిల్లా**

సంగారెడ్డి ఐ బి గెస్ట్ హౌస్ కి చేరుకున్న నూతన జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, ఆర్ డి ఓ రవీంధర్ రెడ్డి మొక్కలు అందజేసి స్వాగతం పలికారు. అనంతరం కలెక్టరేట్ కార్యాలయ సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో నూతన జిల్లా కలెక్టర్ గా పి. ప్రావీణ్య, ఐఏఎస్, శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.

2016 బ్యాచ్ ఐఏఎస్ అధికారైన పి. ప్రావీణ్య గతంలో హనుమకొండ జిల్లా కలెక్టర్‌గా, అలాగే గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా, GHMC అదనపు కమిషనర్‌గా అనేక పరిపాలనాత్మక బాధ్యతలు నిర్వహించారు.

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేత



**ఎమ్మెల్యే టీ.రామ్మోహన్ రెడ్డి**

**పరిగి కరపత్రం ప్రతినిధి జూన్ 13**

పరిగి మండలం గడిసింగాపూర్ గ్రామం లో అర్హత గల ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు పత్రలను పరిగి ఎమ్మెల్యే డాక్టర్ రామ్మోహన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పరుశురాం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు లాల్ కృష్ణ, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఇందిరమ్మ కమిటీ కన్వీనర్ జి.వెంకట్ రాములు తో కలిసి లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ కాపీలను అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాణి అర్హులైన అభ్యర్థులకు తరువాత గ్రామంలో మంజూరు పత్రాలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు




**పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి**

**కరపత్రం ప్రతినిధి పూడూరు**

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం పూడూరుమండలంలోని రైతు వేదికలో 360 మంది లబ్ధి దారులకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్ కాపీలను ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే వారికి అతి తక్కువ ధరకే స్టీలు సిమెంటు అందించే విధంగా కంపినీలతో మాట్లాడుతాం అని తెలిపారు. పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. నిరుపేదల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పూడూరు మండల అధ్యక్షుడు సురేందర్ ముదిరాజ్, సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కుల్కచర్ల పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి




**కరపత్రం ప్రతినిధి/కుల్కచర్ల:జూన్ 13**

కుల్కచర్ల పోలీస్ స్టేషన్ ను శుక్రవారం జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి సందర్శించి పలు రికార్డులను పరిశీలించారు. పోలీసులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి మాట్లాడుతూ... గ్రామాలలోని ప్రధాన చౌరస్తాలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. దొంగతనాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. గంజాయి, అక్రమ ఇసుక రవాణా, పిడిఎస్ బియ్యం రవాణా ను అరికట్టాలని ఆదే శించినట్లు తెలిపారు. రోడ్డు భద్రత, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన పై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ తనిఖీలో డీఎస్పీ శ్రీనివాస్, ఎస్సై రమేష్ పాల్గొన్నారు.